

# ఎక్కలేని మెట్లు

ముదిగంటి
సుజాతా రెడ్డి

జగ్దీశ్ మెట్లు ఎక్కుతున్నాడు... ఎక్కుతున్నాడు. తళతళ మెరిసే మెట్లు. మట్టీ దుమ్ము లేని మెట్లు. జిగ్‌జిగ్ మెరుస్తున్నాయి. జగ్దీశ్‌కు ఈ మెట్ల మీద తన దుమ్ము కొట్టుకొనిపోయిన మట్టి అంటుకపోయిన పాతబడ్డ చెప్పులు కొట్టొచ్చినట్లుగా కన్పించి తనను వెక్కిరిస్తున్నాయి. కొంచెం ఆగాడు. సంకోచం విడిచిపెట్టి ఆ మెరిసే మెట్లు ఎక్కుతున్నాడు... ఎక్కుతున్నాడు... ఎక్కుతూ... ఎక్కుతూ... జగ్దీశ్ హఠాత్తుగా కిందపడిపోయాడు... పడిపోయాడు... రక్తం మడుగు కట్టింది! ఎర్రటి రక్తం!...



బాధ.... నొప్పి... మూలుగుతూ జగ్దీశ్ కండ్లు తెరిచాడు. మెలకువ వచ్చింది. ఒళ్లంతా చెమటలు! అతని ఉచ్ఛ్వాసనిశ్వాసాలు కొలిమితిత్తిలా బుసలుకొడ్తున్నాయి. లేచి కూర్చున్నాడు. లేచి రాతెండి గ్లాసుతో కుండలోని నీళ్లు ముంచుకొని గటగట తాగాడు. మనస్సు నెమ్మదయింది. జగ్దీశ్‌కు మెట్లు ఎక్కి పైకి పోవటమంటే చాల ఇష్టం. గబగబా ఎక్కాలని కోరిక. కలలో మెట్లు ఎక్క



## కాలం విలువ

మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారికి పిల్లల చదువు పట్ల ఎంతో ఆసక్తి వుండేది. తమ బంధువుల పిల్లల్లో ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారికి వంద రూపాయలు బహుమతిగా ఇస్తుండేవారు. ఒకమారు వారి సోదరుని మనవడు ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో మొదటివాడుగా ఉత్తీర్ణుడయ్యాడు. రాత్రి ఎనిమిది గంటలకు ప్రత్యేక విందుకు రావలసిందిగా కబురు పంపారు. ఆ బాలుడు స్నేహితులతో నగర వీధుల్లో హాయిగా తిరుగుతూ, పిలుపు మేరకు భోజనానికి వచ్చాడు, అపుడు రాత్రి 8.45 గంటలు. ఆ వేళకు, తమ నియమం మేరకు విశ్వేశ్వరయ్య గారు తమ భోజనం ముగించారు. మనవణ్ణి తర్వాత రావలసిందిగా చెప్పి పంపారు.

బాలుడు భోజనం చేసి తాతగారున్న గదికి వెళ్ళారు. తాతగారు ఒక కవరు ఇచ్చారు. అందులో ఏముందో , ఎంత పైకం వుందో చూసుకోక జేబులో పెట్టుకున్నాడు. విశ్వేశ్వరయ్య గారు ఆ బాలుడిని ఉద్దేశించి మాట్లాడుతూ 'బాబూ, డబ్బులు తీసుకున్నపుడల్లా లెక్కపెట్టుకోవాలి' అన్నారు.

బాలుడు కవరు తెరిచి చూసుకొన్నాడు. కేవలం పాతిక రూపాయలేవున్నాయి. అనుకున్నట్లు వంద రూపాయలు లేవు. బాలుడు నిరాశ చెందాడు. విశ్వేశ్వరయ్యగారు బాలుని వైఖరి గమనించి 'నీవు ముప్పావు గంట ఆలస్యంగా వచ్చావు. అందువల్ల ముప్పాతిక భాగం కోత పడింది. బాబూ, గుర్తుంచుకో. కాలం అంటే డబ్బు,
మనమడి జీవితానికో గుణపాఠం. భావి జీవితంలో అతడు కాల నియమాన్ని కచ్చితంగా పాటించాడు.

*(పండరినాధ్ గారి 'విశ్వేశ్వరయ్య జీవిత చరిత్ర' నుంచి)*

సేకరణ : జానుమద్ది హనుమచ్ఛాస్త్రి, కడప

బోయే కిందపడ్డాడు! గాయమైంది!... రక్తం మడుగు కట్టింది. ఛీ! ఏం కల ఇది!... కలవరపడ్డాడు జగీశ్.

కాలేజ్‌లో చేరినంక ఫ్రీటైమ్ వున్నప్పుడల్లా జగ్దీశ్ తన స్నేహితులతో కాలేజి బిల్డింగ్ మూలలో చేరేవాడు. ఆ మూల మీదుంటే అటునుంచి వచ్చేవాళ్లూ ఇటునుంచి వచ్చేవాళ్లూ కనిపిస్తారు... ముఖ్యంగా ఆడపిల్లలు... వాళ్ల ఫ్యాషన్లు... షోకులు డబ్బు వాసనలు... మస్తీలు! టీ షర్టులు జీన్స్ వోణీల్లేని ఒంటికంటుకుపోయిన పల్చని షిఫాన్ పంజాబీ డ్రెస్సులు స్కర్టులు స్లీవ్‌లెస్ పొట్టి జాకెట్లు... చూడటమంటే ఇష్టం! ఇక జీన్స్ కైనటిక్ మీదనో స్కూటీ మీదనో స్పీడీ మీదనో వచ్చిందంటే కండ్లన్నీ వెళ్లబెట్టుకొని చూసేవాడు! భుజం మీదనుంచి ఖరీదైన తోలుసంచి చేతుల్లో కొన్ని పుస్తకాలున్న జీన్స్‌లను చూడాలని మాట్లాడాలని స్నేహం చేయాలని కోరిక. సినిమాల్లో చూయించినట్లుగా వాళ్లతో స్పీడీ మీద కూర్చొని వేగంగా ఎక్కడికో పరిగెత్తాలని మనస్సు కొట్టుకునేది. కార్లల్లో వాళ్లనంటుకొని కూర్చోవాలని విమానాల్లో చేతిలో చేయివేసుకొని ఎగరాలని ఆరాటం! జగ్దీశ్‌కు ఇంట్లో వున్నప్పుడు తను వేసుకునే గళ్లలుంగీ మాసిన బనీనంటే అసహ్యం. వాటిని తీసి కాల్చేయాలని అనిపిస్తుంది.

జగ్దీశ్ కలను గురించి ఆలోచించి ఆలోచించి ఏదో అర్థమైనట్లుగా చిరునవ్వు నవ్వాడు పేలవంగా. తానూ ఖరీదైన టీషర్టు జీన్స్‌లో ఎప్పటిలాగానే ఊహించుకొన్నాడు. జగ్దీశ్ ఊహలను చించివేస్తూ అమ్మగొంతు– "లేశినావురా! పనికిరానోడ! సదువుకొని నువ్వు సంపాయించే దెప్పుడో గాని నిన్ను మేపలేక చస్తున్నా! సదువు కాలేజీ అని ఇంట్ల నుంచి బయటపడ్తవు! ఏం జేస్తవో గా దేవునికే ఎరుక! ఇంత కూలికిపోయిన సంపాదనన్న వుంటందంటే నా మాట పనికిరాకుంటయితంది. బేకార్ తిరుగుడు అలవాటయింది నీకు. పనికేం జూడు! సంపాదనేం లేకున్నయాలకు తిండి మాత్రం కావాలే... ఎన్నడైన బిరాన లేశి నల్లా కాడికి పోయి ఓ బిందెడు నీళ్లు తెస్తే నీ చేతులు పడిపోతాయారా?... తల్లి సుప్రభాతం!

"ఆ జీన్స్ తల్లి గిట్లనె లొల్లి పెడ్తదా!... లేదు... లేదు... బీపిఎల్ ఒక వెయ్యి వాట్ స్టీరియోసౌండు సంగీతంతో మెత్తటి పరుపుల నుంచి లేశి ఒళ్లు విరుచుకుంటది నాజూగ్గా. బ్రష్ మీద శాన టూత్‌పేస్టు వేసుకొని బాత్రూంల దూరుతది. టైల్స్‌తో జగజగ మెరిసే బాత్రూం!... ఆ బాత్రూంగీ ఇల్లంత వుంటదీ?..." జగ్దీశ్ కండ్లు చుట్టూ తిప్పి చూసాడు.

"గీ ఇల్లు కన్న పెద్దగుంటదేమో!..." అతని ఆలోచనలను చీల్చేస్తు తల్లిగొంతు–

"సచ్చినోడ! జల్ది గీ శాయ్ తీస్కోరా– ఎంతసేపని ఎన్నిసార్లని మసలబెట్టాలె!

శాయ్!... విరిగిన కొండితో మురికి నిండిన కప్పులో చాక్లెట్ రంగులో శాయ్!

జీన్స్‌కో! తెల్లటి కప్పులో లేత గోధుమరంగులో చాయ్!...అందుకే తనకు జీన్స్ అంటే ఇష్టం. ఏది తక్కువ లేదు. రోజు తిట్లు శాపాలు లేవు! ఒక్కసారి జీన్స్‌ను ముట్టుకుంటే బాగుండును! కావలిచ్చుకుంటే మంచిగుండును!...

ఒక్కసారి జగ్దీశ్ పోయి జీన్స్‌కు కావాలని డాష్ ఇచ్చాడు.

ఛీ! ఇడియట్!– అంది జీన్స్.

తన మట్టి శరీరం మీది దుమ్మంతా ఆ టీ షర్టు జీన్స్‌ల మీద పడ్డట్లుగా దులుపుకుంది తెగ!

'అంతదుమ్మా!...' క్రూరంగా నవ్వాడు జగ్దీశ్. శాయ్ తాగిందనిపించి లేచాడు. అర్ర బయట చిన్న బకెట్లో నీళ్లు కన్పించాయి. దగ్గర్లో సబ్బులేదు. అసలు సబ్బు ఎక్కడా ఇంట్లో లేదేమో!– చేతితో రుద్ది రుద్ది స్నానం చేసాడు. మట్టి!.. మట్టి వాసనలు!... అదంతా వదులాలని రాసిరాసి స్నానం చేసాడు... ఈ రోజు జీన్స్‌కు డాష్ ఇచ్చి ఎట్లయిన కావలించుకోవాలె!.... ఇంకా గట్టిగా రుద్దుకున్నాడు మట్టి వాసనలు వదులాలని క్లాసు అయినంక కాలేజీ బిల్డింగు మూలమీద జగ్దీశ్. వెంట ఇంకా కొన్ని మట్టి శరీరాలు! జీన్స్ కోసం వెతుకుతున్నాయి.

"ఏం సబ్బు పెట్టుకున్నవ్‌రా! లక్సా!–" నవ్వాడో మట్టి శరీరం జగ్దీశ్ వైపు చూసి. అందరి గారపండ్లు వికృతంగా కన్పించాయి.

'ఛీ! – ఎట్లయిన తను మెట్లు ఎక్కాలె! తన తండ్రి తాతల నుంచి వున్నయి యీ మెట్లు! తన తాత యీ మెట్లను కడిగి తుడిచి తన భుజంమీది చినిగిన కండువ తోటి తుడిచెటోడు. తన తండ్రి మెట్లను చూసి ద్వేషం కసి పెంచుకున్నడు. తను అట్లకాదు. ఈ మెట్లను కూలగొట్టే ఊరుకుంటడు!...' జగ్దీశ్ ఆలోచనలకడ్డుపడ్తూ ఎదురుగ జీన్స్!

జీన్స్ మెడలో సన్నని బంగారు గొలుసు తెల్లని చర్మం మీద తళుక్కున మెరిసింది. స్పీడీ స్పీడ్‌గా వచ్చింది.

బొటనవేలితో లిఫ్టుకావలె అన్నట్లుగా సైగచేసాడు. జీన్స్ స్పీడీ ఆగింది. వెనక ఎక్కాడు.

''ఎక్కడ దింపాలె?''- అడిగింది జీన్స్

''నువ్వెక్కడికి....'' పూర్తి చేయలేదు జగ్గీశ్.

''జూబ్లీహిల్స్''

''సరే! నన్ను పంజగుట్టలో దింపెయ్యి'' జూబ్లీ హిల్స్‌కు పోవచ్చు. కాని మళ్లీ వెనుకకు రావటం కష్టం. పంజగుట్టనుంచి బి.ఎస్. మక్తా స్లమ్‌కు నడిచిపోవచ్చు- కాలేజీ వెనుకకు పరిగెత్తుతున్నది. స్పీడీ వేగంగా ముందుకు- జీన్స్‌కు తగిలేటట్లుగా దగ్గరగా కూర్చున్నాడు. జీన్స్ మెత్తగా తగిలింది- గోధుమపిండి ముద్దలెక్క వుంది! జగ్గీశ్ ఇంకా దగ్గరగా జరిగాడు. మట్టి వాసనలు తగిలాయేమో!-

''ఏయ్!-'' అని కేకవేసింది. అదిరిపోయి బిత్తరపోయి అటుయిటు చూసాడు.

''పంజగుట్ట ఇదే-''

''అవును పంజగుట్ట వచ్చేసింది. తను గమనించనే లేదు.''

''థ్యాంక్స్-''

''యూ ఆర్ వెల్‌కమ్!'' నవ్వింది జీన్స్. నవ్వులో ఏదో వ్యంగ్యమా?- ఏమో?- జగ్దీశ్ దిగులుగా దిగాడు. స్పీడీ స్పీడ్‌గా కదిలింది.

'' ఇంటికైనా రమ్మనలేదు!'' నిరాశ నిస్సత్తువలు జగ్గీశ్‌లో. ఒంటిని గోక్కున్నాడు. గోక్కున్న చేతి వేళ్లను ముక్కుకు తగిలించి వాసన చూసుకున్నాడు. మట్టి వాసన! దుబ్బవాసన! వేళ్లకంతా దుమ్ము!

''పొద్దున బాగా రుద్ది స్నానం చేసాడే? కాని ఇంట్లో సబ్బులేదు... లక్స్ సబ్బు! సౌందర్యసబ్బు! సినిమా తారల అందాల రహస్యం! పరిమళాల కుప్ప!... జగ్గీశ్ ఈడ్చుకుంటు ఇల్లు చేరాడు. కాని ఇంట్లోకి పోబుద్ధికాలేదు.

''జగ్గీ! నువ్వేనా? రా!- కూటి యాల్లకన్న ఇల్లు యాదికి వచ్చింది నీకు. రా! బువ్వ తిందురా! పిలుస్తూ వుంది తల్లి. తల్లి గొంతు వినపడనంత దూరం వేగంగా నడిచాడు. అమృత మాల్‌లోని షాపు పక్కన నిలబడ్డాడు. పట్ట పగలు లైట్లు జిగేల్ మంటున్నాయి. పట్టపగలు లైటెందుకు! కరెంటు దండుగ!... కాని అమ్ముతున్న వస్తువులన్నీ జిగేల్ మని కనపడాలి కద!- ఆ జీన్స్ ప్యాంట్ ఎంత బాగుంది. ఆ బ్లూ కలర్ ఎక్కడా చూడలేదు! అందంగా వుంది. ధర వ్రాసి కట్టిన కార్డు వైపు వంగి వంగి చూసాడు. ఆరువేలు అని వ్రాసి వుంది! అంత ధర!- జగ్దీశ్ గుండెలు ధడధడమన్నాయి. అటుయిటు చూసాడు. తనలాగే ఎన్నో మట్టి శరీరాలు చుట్టూరా!- అక్కడే బెంచీ మీద కూర్చున్నాడు. అబ్బ! ఎన్ని తళతళమని మెరిసే కార్లు! ఒకదాని వెనుక ఒకటి- ఎడతెగకుంటూ... కార్లల్లనుంచి దిగే పరిమళాలు! జీన్స్‌లు! పంజాబీ డ్రెస్సులు! వీటన్నిటిని తన సొంతం చేసుకోవాలని ఆశలు! తనకు సాధ్యమా! మెట్లు! మెట్లు!... అమృతా మాల్ రెండో అంతస్తు వరకు మెట్లు! ఇన్ని మెట్లు! ఎవరు కట్టారీ మెట్లన్నీ!- ఎక్కరాకుంట ఎత్తు ఎత్తుగ మెట్లు!- జగ్గీశ్ అక్కడినుండి కదిలాడు. నిరాశ నిస్పృహలావరించాయి.

నిరాశ నిస్పృహలతో ఇల్లు చేరాడు జగ్దీశ్. మట్టి వాసనలు! ఇంట్లో ఎక్కడ చూసినా మట్టివాసనలు! అంతా దుబ్బ కొట్టుకపోయిన వాతావరణం! ఎట్లా కడిగేయడం యీ మట్టిని! ఎట్లా? ఎట్లా?- అప్పుడే పిడుగులాంటి ధ్వని- ఏందిరా! ఇంత పొద్దుపోయి నంకనా ఇంటికి వచ్చేది?'' తండ్రిగొంతు అది.

ఇది ఇల్లా!... హా!... హా!... జగ్దీశ్ మనస్సులో నవ్వు.

జీన్స్ ఇంట్లో ఇది ఓ మూల కాదు. తనెట్లయినా మెట్లు ఎక్కాలె. లేకపోతే జీన్స్ స్పీడీ మీద అందకుండా పోతుంది!

కానీ మెట్లు ఎక్కడం ఎట్లా అంతెత్తు మెట్లు! ఎట్లా? ఎట్లా?....

జగ్గీశ్ ఒళ్లంతా నీరసమైంది. బలహీనత ఆవరించింది. చాపమీద పడిపోయాడు. వెక్కివెక్కి ఏడ్చాడు. రేపెట్లయినా యీ మట్టిని కడిగేసుకోవాలె! తను జీన్స్‌ను తాకాలి! కౌగిలించుకోవాలె!... ఏవేవో ఆలోచనలు. చాపమీద బోర్లాడాడు ఆలోచనలతో . నిరాశా నిస్పృహలతో.

తెల్వారి లేవబుద్ధి కాలేదు. నీరసం! బలహీనత! ఏదీ చేయబుద్ధికాలేదు. మనస్సు దేని మీదకి పోలేదు. అట్లనే చాపమీద బోర్లాడాడు. అమ్మ ఒర్లి ఒర్లి పనికి వెళ్లిపోయింది. మెల్లగా లేచి అమృతా మాల్ అంతా తిరిగివచ్చాడు పిచ్చోని లెక్క. రాత్రి పొద్దుబోయినంక వచ్చి చాపమీద పడిపోయాడు.

మర్నాడు కాలేజీకి పోయాడు. కాని కాలేజీలో కూడా నిరుత్సాహంగా వున్నాడు జగ్దీశ్. చూపులన్నీ జీన్స్ కోసం వెతికాయి.

'' ఏమైందిరా?-'' మట్టి శరీరాల పలకరింపు.

ఏమైంది?- తనకేం కాలేదు. మట్టి వాసనంటే పడదు. ఆ వాసనలకు దూరంగా మెట్లు!.. మెట్లు.. ఎక్కాలె. ఎట్లయిన ఎక్కాలె! అక్కడే మట్టి వాసనలుండవు. అంతా పరిమళాలే!

ఇంతలో దూరంగా జీన్స్ స్నేహితుల మధ్య.

'' ఏం నిన్న కనపడలేదు'' జీన్స్ మీద ప్రశ్నల వర్షం వాళ్ల నవ్వు. కేరింతలు. తను కాలేజీకి రాలేదు. అయితే జీన్స్ కూడా రాలేదన్నమాట! జీన్స్ వైపు జగదీశ్ విషాదంగా చూసాడు. జీన్స్ ఎందుకు మెరిసిపోతున్నది.

''ముంబై పోయానే. ఈ రోజు పొద్దున ఫ్లైట్లో వచ్చాను.'' జీన్స్ ఆనందంగా చిరునవ్వులు చిందిస్తూ సిగ్గు సిగ్గుగా నునులేత చెంపలతో జవాబు.

ఫ్లైట్!... తనెప్పుడైనా ఎక్కుతాడా విమానం!... విమానంలో ఎట్లా వుంటుంది? అందమైన అమ్మాయిలు వడ్డిస్తారట. డ్రింక్స్ ఏది అడిగితే అది తెచ్చిస్తారట! గంటలో రెండుగంటల్లో ముంబైనుంచి హైద్రాబాదు! విమానాశ్రయం నుంచి పొడుగాటి కారులో.... జగ్గీశ్ తన శరీరంవైపు చూసుకున్నాడు.

ఛీ! మట్టి వాసనలు! భరించలేను!... ముక్కుముడిచాడు.

ఆ రాత్రి జగ్గీశ్‌కు నిద్ర పట్టలేదు. క్షణం కోసం కునుకుపట్టిందో లేదో కలవచ్చింది- జీన్స్ తన నంటుకొని- తనను చేతులతో చుట్టేసి విమానంలో



సి.ఎస్.ఆర్.

# లాసులేని తిరకాసు



విఠలాచార్య

జానపద సినిమాలనగానే మనకు ముందు గుర్తుకువచ్చే పేరు విఠలాచార్య. ఒక తరాన్ని ఉర్రూతలూగించిన దర్శకుడు. అరవయ్యవ దశకంలో ఆరంభించి సుమారు మూడు దశాబ్దాలపాటు తెలుగు సినిమా ప్రేక్షకులను అలరించిన ఖ్యాతి ఆయనది. ఆయన కన్నడిగుడు. మొదట్లో కన్నడ సినిమాలే తీసేవారు. కానీ అవి పెద్దగా ఆదరణకు నోచుకోకపోవడంతో ఆయన చూపు తెలుగు సినిమాలవైపు మళ్లింది. 1955లో తన తొలి తెలుగు సినిమా ఆరంభించారు. పేరు కన్యాదానం. తొలి రోజుల్లో ఆయన సాంఘిక చిత్రాలే తీశారు. సరే... కన్యాదానం సినిమాకు ఆరోజుల్లో కారెక్టర్ ఆర్టిస్టుగా బాగా ప్రాచుర్యంలో వున్న సి. ఎస్. ఆర్. ను ఒక ముఖ్య పాత్రకు తీసుకున్నారు. ఆయనకు ఇంత మొత్తం ఇస్తామని మాటాడుకున్నారు. అయితే సి. ఎస్. ఆర్. అందుకు అభ్యంతరం చెప్పారు. ''మీకు కావాలసింది చాలా తక్కువ డేట్లు కనుక నాకు రోజుకు ఇంతా అని ఇవ్వండి. ఎన్ని రోజులు అవసరమయితే అన్నాళ్లు పనిచేయించుకోండి'' అని సూచించారు. నిర్మాతలకు కూడా ఇదేదో బాగుందని అనిపించింది. అలాగే కానిమ్మన్నారు. షూటింగ్ ఆరంభమయింది. వారం రోజులు అనుకున్న సి. ఎస్. ఆర్. వర్క్ రెండు రోజుల్లోనే పూర్తయింది. అడ్డెడ్డె అనుకున్నారు సి. ఎస్. ఆర్. నిర్మాతలు చెప్పిన విధంగా పారితోషికానికి ఒప్పుకుని ఉన్నట్టయితే ఆయనకు బాగా గిట్టేది. అనవసరంగా వేరే ప్రతిపాదన చేసి చాలా నష్టపోయారు. కానీ విఠలాచార్య ఈ విషయం గ్రహించారు. సి. ఎస్. ఆర్. ను పిలిపించి ఆయనకు మొదట తాము ఇస్తామన్న విధంగానే మొత్తం పారితోషికం ఇచ్చారు. ఇవాళ నిర్మాతల్లోగానీ, తారల్లోగానీ అలాంటి నిజాయితీ ఉందా?

పక్కపక్కన తాకి తాకి అంటుకొని- విమానంలో పైకెగిరింది. మబ్బులు! చుట్టూ తెల్లని నల్లని మబ్బులు! ఎగురుతూ... వేగంగా పోతూ- కాని హఠాత్తుగా విమానం కిందికురికింది. మట్టి శరీరానికి ఊపిరాడలేదు. ధబీమని విమానం పడింది పెద్ద శబ్దంతో! కండ్లు తెరిస్తే-

నాన్న!- చీకట్లో.... తాగి వచ్చాడు. అతని చేతిలో వున్న అన్నం గిన్నె జారి ధబీమని చప్పుడు చేస్తూ కిందపడిందేమో! నేలమీదంతా అన్నం! ముద్దలుగా .... తెల్లగా... అన్నమంతా మట్టిపాలైంది. జగ్దీశ్ కండ్లు వెళ్లబెట్టి చూసాడు. ఇంతలో అమ్మ లేచింది. పెద్దలొల్లి!- ''అన్నమంత మట్టిల కలిపినవ? దొంగముండకొడుకా!- సంపాయించిందంత తాగుడుకు పెట్టి అన్నం తింటనని వచ్చినవ? నీకోసం అన్నం వండి పెట్టనని ఎరికే నీకు. తినే

ఆకాశాన్నంటే మెట్లు!- ఒక్కొక్కటే ఎక్కుతూ జగ్దీశ్.... అంతటా పరిమళాలు... పరిమళాలు... సువాసనలు... సువాసనలు... ఇక్కడ బాగుంది!- జగ్దీశ్ విశ్రాంతితో కండ్లు మూసుకున్నాడు. మళ్లా తెరువలేదు.

టందుకు తయారుగ వచ్చినవ గీతాగుబోతు తోటి లొల్లి ఎప్పుడో ఖతమైతదో ఎరుక లేకుంటున్నది!....''

జగ్దీశ్ నిద్ర ఎగిరిపోయింది. మనస్సులో జీన్స్ మెదిలింది. గుండెల్లో ఏదో బాధ- మట్టి వాసనలు గుప్పుమన్నాయి. ఛీ! ఈ మట్టి అంటేనే పడదు నాకు!- రేపు జీన్స్‌తో ఎట్లయిన మాట్లాడాలె! నువ్వంటే నాకిష్టం.... ఇష్టం కాదు ప్రాణం అని చెప్పాలె!... చెప్తే ఏమయితది!- జగ్దీశ్ గుండె ధడ ధడమంది.

మరునాడు జగ్దీశ్ కాలేజీ మూలమీద చేరాడు. స్పీడీ మీద జీన్స్.

''హాయ్!...'' జీన్స్ చాలా హుషారుగా చేయి వూపింది.

''హాయ్!-'' జతగా జవాబు. జగ్దీశ్ ఆశగా జీన్స్ వైపు చూసాడు. ఇంతలోనే జీన్స్ చుట్టూ స్నేహితులు. జీన్స్ వాళ్ల మధ్య పెద్దగ నవ్వుతున్నది.

''జీన్స్! హా! ఎంత మంచిగుంది! తనకు జీన్స్ కావాలె!

మెట్లు! మెట్లు!... ఎక్కాలె!

ఇంతలో గీ పెద్దకారు వచ్చి ఆగింది. దాన్లోంచి ఓ జీన్స్ దిగాడు. జీన్స్ పరిగెత్తిందా జీన్స్ పక్కకి.

''మీట్ మై ఫియాన్సీ!'' ఆనందంగా ముఖం వెలిగిపోతున్నది. జగ్దీశ్ ముఖం మాడిపోయింది.

''హా!-'' అరిచారు అందరూ.

''ముంబై పోయింది ఇందుకా!-'' పెద్దలొల్లి.

జగ్దీశ్‌కు మట్టి వాసనల దుర్గంధం భరించరాకుంటయింది. దబ దబ ఇంటికి వెళ్లిపోయాడు. తోవలో ఒక పురుగుమందుల సీసా తీసుకున్నాడు. అది తాగి అర్రల చాప మీదకి ఒరిగాడు- విమానంలో జీన్స్ తనూ పక్కపక్కన నవ్వుతూ ... తనకు అతుక్కొనిపోయి!.. మెత్తగా సువాసనలు వెదజల్లుతూ జీన్స్! ఇంతలో కింది నుంచి మట్టివాసనలు దుర్గంధం!... ఛీ ఈ దుర్గంధం ఒద్దునాకు- జగ్దీశ్ గట్టిగా తలూపాడు... మళ్లా విమానం లోపల- జీన్స్ పక్కన అతుక్కొనిపోయి... కావలించుకొని.. కొని.. సువాసనలు వెదజల్లుతూ... పక్కన... మెత్తగా... కావలించుకొని... కొని... కొని...

''ఏమైందిరా ?....'' తల్లి భోరుమని ఏడ్పు.

అరమోడ్పు కండ్లల్లో తల్లి చెమటపట్టిన నల్లని దుమ్ము కొట్టుకుపోయిన శరీరం. ఎండిపోయిన నల్లని తండ్రి ముఖం పక్కనే... ఇద్దరూ కన్నీటి ధారల్లో మునిగిపోయి....

''ఏమైందిర? గట్లున్నవ్!... మాట్లాడవే!... అమ్మ ఏడ్పుగొంతు. బొంగురు గొంతు వికారంగా.

''మెట్లు... మెట్లు... ఎక్కాలె....'' జగ్దీశ్ కలవరింత

''ఏందో కలవరిస్తున్నడయ్యా!...'' తల్లిగొంతు ఆశతో.

ఆకాశాన్నంటే మెట్లు!- ఒక్కొక్కటే ఎక్కుతూ జగ్దీశ్.... అంతటా పరిమళాలు... పరిమళాలు... సువాసనలు... సువాసనలు... ఇక్కడ బాగుంది!- జగ్దీశ్ విశ్రాంతితో కండ్లు మూసుకున్నాడు. మళ్లా తెరువలేదు.

''శుభ్రంగా తళతళమెరిసే మెట్లు! దుమ్ము లేని మెట్లు తన మురికి కాళ్ళు పెట్టాలంటే భయంగా వుంది! తన మట్టి శరీరంతో ఎక్కితే మురికి అయితే! మెలమెల్లగా అడుగులు వేస్తున్నాడు. మూసిన కండ్ల వెనుక శాంతి! ప్రశాంతత! కాని మెట్లు మురికి అవుతాయని భయం! ఎవరైనా వచ్చి కొప్పడితే!- అయినా మెట్లు ఎక్కాలె! పైకి చేరుకోవాలె! దృఢంగా అడుగులు వేస్తున్నాడు. అంతటా నిశ్శబ్దం! అంధకారం! శాంతి!...''

'' ఓ! అమ్మో! పోరడు అన్నాలం చేసిండే. ఇగో డబ్బ! పురుగుల మందు తాగిండు! నాయినో! డబ్బల మొత్తం మందు తాగిండే! నాయినో!...'' తల్లి ఏడ్పు దూరంగా... మరీ దూరంగా.


తను ఆ శాంతిలో నిశ్శబ్దంలో మెట్లు మీదికి.... మీదికి.. ఎక్కుతూ... ఎక్కుతూ.... ఎక్కుతూ....

ప్రాణవాయువులు పోతున్న జగ్దీశ్ ముఖం మీద సంతోషం నిండిపోయింది!

''అమ్మో మమ్ములను అన్నాలం చేసి పోయిండే నా కొడుకు!...'' పెద్దగా విలపిస్తూ ఏడుస్తున్నది తల్లి. తండ్రి గుండెలు పగిలిపోయేలా విలపిస్తున్నాడు.

ఆపీసరయితడనుకున్న చెట్టంత కొడుకు పోయి ఏడుస్తున్న తలిదండ్రుల ఏడ్పులో ఏడ్పు కలిపారు అక్కడ గుమికూడిన జనం!

★



# దిగులు

అక్షరం నించి అనంతం దాకా
నీకు అన్నీ తెలుసు
నా వెతలలోని అగాధాలు తప్ప
ఎప్పుడైనా నా కన్నీళ్ళమీద
ప్రయాణించి ఉంటే
కష్టాల తీరం కలకలం తెలిసేది.
ఒరిపిడి... ఒకటే ఒరిపిడి
నా దేహం ఒక వధ్యశిల
నా ఎక్కిళ్ళను అనువదించుకో
గుండెలో గూడుకట్టుకున్న
తండ్లాట తెలుస్తుంది
నీతో ఎన్ని అడుగులు దాటి వచ్చినా
నా ఊహల మజిలీకి
నేనింకా చేరనంత దూరంలోనే
తీరం వదలక ముందు
నా గుండె వాకిట్లో
నువు నాటిన ప్రమాణాలు
తడి అందక తల్లడిల్లుతున్నాయి.
మృగాన్ని మచ్చిక చేసుకోగలను
మనిషినీ లాలించగలను
రెండూకాని నిన్నెలా సంస్కరించుకోను
ఇప్పటికీ నీజులుంకింద
ముక్కలౌతున్న కలల్ని ఏరుకుంటూనో
చెదిరిపోతున్న ఆశల్ని
కూడగట్టు కుంటూనో
నేనూ...నా ఒంటరి దిగులు
ఇంకా వదిలివచ్చిన
కన్నవాళ్ళ ప్రేమల్ని,బాల్యస్మృతుల్ని
ప్రాణవాయువులుగా పీల్చుకుంటూ
నేనూ నా మొండి ప్రాణం

– వి. శారద